సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
20 శనివారం, జులై 2024 పేజీలు: 08

# ప్రతి ఇంటికి నీరు చేరేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మేజర్‌న్యూస్ ప్రతి ఇంటికి నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఈ.ని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి మండలం ఏపిలవంకపల్లి, గొర్ల ముదీడు గ్రామములో ప్రతి ఇంటికి నీరు చేరేలా చూడాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఈ ప్రసన్నకుమార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి ట్రాక్టర్ ఎక్కడ వరకు వెళ్తే అక్కడ వరకు వెళ్లి నీటిని వదిలెలా చూడాలని ఈఓపిఆర్ డికి 8లో

# అడవిపై అక్రమార్కుల కన్ను



**అడవిని దోచేస్తున్న ఘనులు**

**పుల్లంపేట మండలంలో అడవిలో ఆక్రమణలు**

**చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు**

**రెవిన్యూ అధికారుల చొరవతో**

**ఆక్రమణ బట్టబయలు**

వార్త 4 లో

ప్రభుత్వ భూములు తమ సొంత సొత్తులా ఆక్రమించుకుంటూ ఇప్పటికే చాలా భూములు స్వాహా చేశారు. ఇప్పుడు ప్రభుత్వ భూములు అందుబాటులో లేవో ఏమో కానీ ఏకంగా అటవీ భూములపై పడ్డారు. గుట్టు చప్పుడు కాకుండా అడవికి ఆనుకుని ఉన్న అటవీ భూములను చదును చేసి సాగుకు సిద్ధం చేయడంతో రెవిన్యూ అధికారుల చొరవతో అడవి ఆక్రమణ బట్టబయలైంది.

## ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు పర్యటనలో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపి బ్లాక్, ఐపీ బ్లాక్ లను తనిఖీ చేసి స్వయంగా రోగులను ఒక్కొక్కరిని పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదటగా.. క్యాజువాలిటీ, ఓపి బ్లాకులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులను పాలకారించి.. వైద్యం ఎలా అందుతోందని అడిగి తెలుసుకున్నారు. బాలింతల వార్డులు, కాన్పుల వార్డు, పురిటి నొప్పుల గర్భవతుల వార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఆసుపత్రి యాజమాన్యం కల్పిస్తున్న వసతులు, సదుపాయాలను అడిగి తెలుసున్నారు. ప్రసూతి వార్డులో అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా ? నర్సింగ్ సిబ్బంది ఏమైనా కొరత ఉండా ? అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పేషంట్లతో పాటు వారి అటెండెంట్లకు ఆసుపత్రి యజమాన్యం సుచికరమైన భోజన సదుపాయం కల్పిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం సిబ్బంది సమస్యలను కుడా అడిగి తెలుసుకుని.. వారి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామన్నారు. సరైన భోజనం అందుతోందని, వసతులు కుడా బాగా అందుతున్నాయని. రోగులు కలెక్టర్‌కు తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న శానిటేషన్ వర్కర్లను.. పలకరించిన జిల్లా కలెక్టర్.. నెల నెలా జీతాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

## కులమతాలకు అతీతంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**జమాలుల్లా బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**సమస్యలను పరిష్కరిస్తానని మహిళలకు మంత్రి హామీ**



వార్త 4 లో

## గోపులాపురంలో నీటి కష్టాలు

నీరు అందించండి అంటున్న గ్రామ ప్రజలు



వార్త 4 లో

## అభివృద్ధి పై అధినేతతో ముక్కా

రైల్వేకోడూరు అభివృద్ధిపై వినతి..

కావలసిన అభివృద్ధిపై వివరణ..

సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి..

నారా చంద్రబాబు నాయుడుని కలిసిన ముక్కారూపానంద రెడ్డి



వార్త 4 లో

## మట్టితో చేసిన విగ్రహాలనే వాడుదాం ...ప్రకృతిని పరిరక్షిద్దాం



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : రాబోయే వినాయక చవితి పండుగ ఉత్సవాలలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే వాడుదామని, ప్రకృతిని పరిరక్షిద్దామని ఎంపీడీవో నూర్జహాన్, తహసీల్దార్ పుణ్యవతి, ఎంఈఓ రెడ్డి శేఖర్, పిలుపునిచ్చారు. శుక్రవారం బి. కొత్తకోట ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, మండల పరిధిలోని అన్ని పంచాయతీల సెక్రటరీలతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ఈ విషయంపై గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కలిగించాలని వారు తెలిపారు. కృత్రిమ రంగులు వాడినటువంటి విగ్రహాలను కూడా వాడరాదన్నారు. నీటి వనరులకు, చెరువులకు, పర్యా వరణానికి హాని కలిగించే రసాయనక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను ప్రభుత్వం నిషేధించిందని వారు సూచించారు. బంకమట్టితో తయారుచేసిన విగ్రహాలను వాడాలని తెలిపారు. ప్రజలందరూ వినాయక చవితి పండుగను మట్టి విగ్రహాలతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ అశ్వని, ఆర్ఐ బాలాజీ, ట్రాన్స్‌కో సబ్ ఇంజనీర్ రాజు పాల్గొన్నారు.

## కొర్లకుంట పంచాయతీలో పిఆర్‌వన్ కార్యక్రమం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస : పంచాయతీ సెక్రెటరీ రఘురామ రాజు వాటర్ ట్యాంకర్లను శుద్ధి చేయించి జనావాసాల మధ్య ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పంచాయతీ బోరులోకి మోటర్లో పంపించడం జరిగింది ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ రఘురామరాజు మాట్లాడుతూ జనా వాసాల మధ్య చెత్త దిబ్బలు వేయరాదని తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి చెత్తకుండీలో వేసి పెడితే చెత్త సంపద కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు ఇంకుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజలందరి బాధ్యత అని ప్రజలకు సూచించారు చెత్త దిబ్బలు మురుగునీరు నిల్వ ఉన్న చోట దోమలు వృద్ధి చెంది విష వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రతిమ ఎమ్మెల్యే హెచ్ పి దివ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న పారిశుధ్య కార్మికులు రాజన్న వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీహరి చంగల్ రాయుడుకి నివాళులర్పించిన బత్యాల



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ శుక్రవారం మండలంలోని గంగరాజుపోడు గ్రామనివాసి శ్రీహరి చంగల్ రాయుడు ఆకస్మికంగా మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజక వర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్‌రాయుడు శ్రీహరి చంగల్ రాయుడు మృతి బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. చంగల్ రాయుడు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుము కున్నాయి. కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగు మందుల షాపును ఆకస్మికంగా తనిఖీ



సూర్య మేజర్ న్యూస్ గోపురం మండలం పరిధిలోని సాయి కృష్ణ ట్రేడర్స్ అనే పురుగు మందుల షాపును వ్యవసాయ అధికారుల బృందం ఎమ్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలన తర్వాత ఒక పురుగు మందు నమోనా సేకరించి నాణ్యత పరీక్ష కేంద్రానికి విశ్లేషణ నిమిత్తం పంపడం జరి గింది ఫలితాల అనంతరం నకిలీ అని తేలితే తగు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని బద్వేల్ వ్యవసాయ అధికారుల బృందం ఎమ్ నాగరాజు తెలపడం జరిగింది

## మండల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: శుక్రవారం జమ్మల మడుగు మండల పరిషత్ కార్యాల యంలోని సభా భవనం నందు మండల పరిషత్ సాధారణ సాధారణ సర్వసభ్య సమావేశానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ అధికారులు అందరూ మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేయా లని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్య లకు తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో జమ్మల మడుగు మండల అధ్యక్షురాలు హరిత జమ్మలమడుగు మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ముజ్బర్ రహీం మండల పరిషత్ సభ్యులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: జిల్లాలో మున్సిపల్ కార్మి కులు కష్టాలు బాధలను తీవ్రంగా ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ ఒక ప్రకటనలో తెలి పారు. కడప కార్పొరేషన్, బద్వేలు, మైదుకూరు, జమ్మల మడుగు, పొద్దుటూరు పులివెందల, కమలాపురం ప్రాంతాల్లో మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రజల మలినాలను తొలగించడమే కాకుండా పరిశుభ్రత ఉంచడంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మున్సిపల్ కార్మికులకు సరైన సౌకర్యాలు పనిముట్లు లేకపోవడం, బాధాకరమని వాపోయారు. ప్రమాదం జరిగితే పట్టించుకుంటే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని సమస్యలు వచ్చినా కష్టాలు వచ్చినా ప్రజలు బాగుండాలని ఉద్దేశంతో మున్సిపల్ కార్మికులు పనిచేయడం సంతోష తగ్గ విషయమని తెలిపారు. కడపలో మున్సిపల్ కార్మికులు పడుతున్న కష్టాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### అధికారుల నిర్లక్ష్యం

## 20 రోజులుగా మరమ్మతుకు నోచని బోరు



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ త్రాగునీటిపైన సమస్యల తలెత్తినచో త్వరితగతిన పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధుల తో పాటు జిల్లా స్థాయి అధికారులు పదేపదే ఆదే శించడం జరుగుతుంది. అధికారులు కానీ, సంబంధిత సిబ్బంది గానీ త్రాగునీటి సమస్య పరిష్కరిస్తా మన్న ఆలోచన కూడా రాలేదు. వివరాల్లోకెళ్తే నగర పాలక పరిధిలోని 16వ డివిజన్ మేరీ నగర గ్రామంలో 20 రోజులుగా మరమ్మతుల కోసం బోరు మోటర్ పైపులను బయటకు తీసి నిర్లక్ష్యంగా వదిలివేయడం జరిగింది. తాగునీటి బోరు ను త్వరితగతిన గతిన మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుకున్న పట్టించుకునే నాధుడే కనిపించడం లేదు. ఈ ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్య ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంపై స్థానిక ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్యపై పలు మార్లు నగరపాలక అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేరీనగర్‌లో తాగునీటి సమస్య పరిష్కరిం చాలని, శాశ్వత పరిష్కారం చూపించాలని ఫిర్యాదు చేసినప్పటికీ అధికారు లు ప్రజలు చెప్పే మాటలు వినకుండా సమాధానాన్ని దాటవేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇప్పటికైనా నగరపాలక కమిషనర్ చొరవ తీసుకొని బోరు మోటర్ ను రిపేర్ చేయవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరడం జరిగింది. శుక్రవారం రాయచోటిలోని టిడిపి కార్యాలయంలో మంత్రి ని మర్యాదపూర్వ కంగా కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాజననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో వికలాంగులకు అన్నమాట ప్రకారం 6000 పింఛన్ వృద్ధులు వితంతులకు కూడా 4000 పింఛన్ ఇచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపించినందుకు ధన్యవాదాలు అలాగే వికలాంగులకు కూడా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాలని అలాగే ఆర్టీసీ బస్టాండ్లో స్టాల్స్ ఇచ్చి దుకాణం సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ సైకిల్ స్టాండ్ వికలాంగులకు కేటాయించాలని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లెటర్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్నసుబ్బయ్య యాదవ్ రాయచోటి నియోజకవర్గం ఇంచార్జి గణపతి అక్బర్ బాషా ఉదయ వినోదు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## పోష్ యాక్ట్ 2013 చట్టాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలి

### ఐసిడియస్ పిడి శ్రీలక్ష్మి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం సముదాయంలో గల సభా భవనంలో పోస్ట్ యాక్ట్ 2013 చట్టం పైన జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్లో ఉన్న మండల అధికారులకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ సాధికారత అధికారిని డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని జమ్మలమడుగు ఆర్డిఓ శ్రీనివాసులు పత్రిక మొత్తంగా తెలియజేశారు. కార్యక్రమంలో పిడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్న నివారణ చట్టము పోష్ యాక్ట్ 2013 చట్టమును ప్రతిష్టవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వ ,ప్రైవేటు మరియు ఇతర సంస్థలలో పనిచేయుచున్న సంఘటిత, అసంఘటిత రంగాలలో ఉన్న 10 మందికి పైగా ఉన్న ఉద్యోగ సంస్థలన్నీ కూడా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు పని చేస్తుందని చిన్న పిల్లల రక్షణకై 1098 మహిళల రక్షణకై 181, 112 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. వేధింపులకు గురైన మహిళలు మునిసిపల్ స్థాయిలో మునిసిపల్ కమిషనర్ కు, మండల స్థాయిలో ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచాలని, డైరెక్ట్‌గా వచ్చి ఫిర్యాదు చేయలేని వారికోసం వివిధ రంగాల ఆఫీసులో యందు కంప్లైంట్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం జమ్మలమడుగు ఆర్డిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ పోష్ యాక్ట్ 2013 చట్టాన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు నిష్పక్షపాతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఎల్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, సీడిపిఓ రాజేశ్వరి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓలు ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు



కడప సిటి మేజర్ న్యూస్:నగరంలోని అల్మాస్ పేటలో ఉన్న పీఎంకెకె కేంద్ర ప్రభుత్వం నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శిక్షణా కేంద్రం నందు సింక్రోసర్వ్ అధ్వర్యంలో నిరుద్యోగ ఎస్ఎస్సి ఇంటర్మీ డియట్, ఐటిఐ, డిప్లొమా గ్రాడ్యుయేట్ చేసిన యువత కు ఉన్నతంగా డివోప్స్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, లాట్ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్), డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కడప సెంటర్ మేనేజర్ ఎస్ కె అంజుమ్ తెలియజేశారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ నిరుద్యోగ యువత, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9281042749, 6301851535 సంప్రదించాలని కోరారు.

# దళితుల స్మశాన వాటిక కబ్జా



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మండలంలోని పెద్దా కారంపల్లి పంచాయతీ నందు సుమారు 40 కుటుంబాలు పూర్వీకుల నుండి ఇప్పటి వరకు ఇక్కడే జీవించుచున్నామనీ, మా పెద్దల కాలం నుండి మా వరకు, మా గ్రామమునకు స్మశానం లేదనీ ఎవరైనా పెద్దవాళ్ళు చనిపోతే నారపరెడ్డి పల్లికి చెందిన బుడ్డయ్య బిడువు స్థలంలో పూడుచుతుండే వారని కారంపల్లి హరిజన వాడ గ్రామస్తులు మీడియాకు తెలియజేశారు. సుమారు 10సం॥ల నుండి అయన ఇది మా పట్టాస్థలం ఇక్కడ వేయవద్దు అని కంచవేశారు. ఈ విషయం చాలా సార్లు అధికారులకు విన్న వించుకున్నామని తెలిపారు. అయితే ఇప్పుడు మేము ప్రస్తుతము మా గ్రామమునకు దగ్గర ఉన్న రైల్వే రోడ్ ప్రక్కన చని పోయిన వారి మృత దేహాలను పూడ్చుతున్నామని అన్నారు. ప్రస్తుతం మా గ్రామము తూర్పు దిక్కున సర్వే నెంబరు 1713 లో ప్రభుత్వము వారి స్థలము ఖాళీగా ఉన్నది. అందులో కొంత స్థలము మా హరిజనవాడ కు అప్పట్లో స్మశాన స్థలమునకు కేటాయించి మాకు మంజూరుచేయమని కోరగా 19.06.2023 మూడున స్థానిక మండల సర్వేయర్ సర్వెనంబరు 1713 లో 0.20 సెంట్ల భూమిని హరిజనవాడ గ్రామస్థులకు చూపించమని సదరు స్థలానికి చెందిన గూగుల్ మ్యాప్ కూడా తీయించి ఇచ్చామని ప్రభుత్వ రెవెన్యూ అధికాలు ఒక ధృవీకరణ ప్రత్రం కూడా మాకు సమర్పించారు అని అన్నారు. ఇప్పుడు కొత్తగా ఇదే గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణాల వారు వచ్చి మాకు కేటాయించిన స్మశాన భూమిలో మేము మా హద్దుల్లో ఏర్పాటు చేసుకొన్న కంచెను తొలగించి, మా పై దాడులకు తెగబడి స్మశానంలో ఉన్న హద్దుల రాళ్ళను, కంచెను ధ్వంశం చేశారని ఆరోపిస్తూ, నిరసన చేశారు. ఇప్పటికే ఇక్కడ ముగ్గురి మృత దేహాలను కూడా పూడ్చిపెట్టామని, అప్పుడు లేని హక్కులు ఇప్పుడు ఈ అగ్రకులాల వారికి ఎట్లా వచ్చిందని ఆరోపించారు. దీంతో ఆ స్థలానికి చేరుకున్న అగ్రకులస్తులు వారితో వాగ్వాదానికి దిగడంతో, అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాల వారికి సర్దిచెప్పి పంపించారు.

# వ్యాధులపై అవగాహన కార్యక్రమం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ కొత్త విద్యా విధానం ప్రకారం మొదటి సంవత్సరం అయిపోయిన తర్వాత విద్యార్థి విద్యార్థినులు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ సిఎస్ ఇంటర్‌షిప్ చెయ్యాలి ప్రస్తుతం డెంగ్యూ ఫీవర్ భారత దేశం లో తీవ్రంగా ఉండడం వలన బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఇడికేషన్ పిల్లలు అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. దాని ప్రకారం లయోల డిగ్రీ కళాశాల విద్యార్థి విద్యార్థినులు, మున్సిపాలిటీలో పని చేస్తున్న లయల డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సహకారంతో సర్వస్వాతి మందిరంలో చుట్టు ప్రక్కల ప్రదేశంలో మురికి కాల్వలో నిలబడి ఉన్న నీళ్లను శుభ్రం చేశారు.

# ప్రత్యుత్పత్తి పశువైద్య శిబిరము



పెండ్లిమర్రి మండలంలోని కోనాయపల్లి - ఏరాసుపల్లి గ్రామాల నందు పశువుల ప్రత్యుత్పత్తి సమస్యల మీద క్యాంప్ నిర్వహించి పశువుల గర్భ కోశవ్యాదులకు వైద్యం చేయటం జరిగింది. లంపి స్కెన్ వ్యాధి గొంతువాపు వ్యాధి నివారణ కొరకు టీకాలు వేయటం జరిగినది. దాదాపు 49 పెద్ద పసువులు 20 దూడలు 145 సన్న జీవాలకు వైద్యం చేయటం జరిగింది. ఈ కార్య క్రమంలో జిలా సంచాలకులు డా. రమణయ్య, డా. రమేష్ స్వయం సంచా లకులు డా.శ్రీధర్ లింగారెడ్డి, పెండ్లిమర్రి డాక్టర్ సురేష్ రెడ్డి, శివ రామిరెడ్డి, ఇతర సిబంది పాల్గొనడం జరిగింది.

# ఎంపీ మిథున్ రెడ్డి పై దాడి హేయమైన చర్య

## వైసీపీ సీనియర్ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిపై పుంగనూరులో టిడిపి నాయకులు చేసిన దాడి హేయ మైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని రైల్వే కోడూరు వైసిపి సీనియర్ నాయకులు రామిరెడ్డి ధ్వజా రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పెద్దిరెడ్డి గౌరవ మైన నాయకుడని అటువంటి నాయకుడుపై పుంగనూరులో దాడులు చేయ డం కారుఅద్దాల పగలకొట్టడం పిరికిపందల చర్య అన్నారు. అభివృద్ధిలో పోటీ పడాలి కానీ దాడులు చేయడం సబబు కాదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీస్‌యంత్రాంగం పూర్తిస్థాయిలో దాడులను అరికట్టాలని పేర్కొన్నారు.

# అనుకున్నదొక్కటి...అయిందొక్కటి

## వైద్య సురేంద్ర జిమ్ముక్కులను తిప్పుకొట్టిన పార్టీ శ్రేణులు



కురబలకోట, మేజర్ న్యూస్ అనుకున్నది ఒక్కటి అయింది మరొకటి అన్నట్లు అయింది వై. జి.సురేంద్ర పని. శుక్రవారం కురబలకోట సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. దీంతో ఆయన వైసిపి ఎంపీటీసీలు మీటింగ్కు వచ్చే విధంగా ఆ పార్టీ నాయకులతో కుమ్మక్కయ్యాడు. వారు వచ్చి సంతకాలు పెట్టి పోయే విధంగా వైసిపి నాయకుడితో మాట్లాడుకున్నాడు. వారు వచ్చిన వెంటనే వారి నుండి సంతకాలు తీసుకునే విధంగా పురమాయించాడు. ఇది తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు సర్వసభ్య సమావేశం జరగకుండా అడ్డుకున్నారు. సురేంద్ర నీవు ఏ పార్టీనో చెప్పాలంటూ నిలదీశారు. దీంతో రచ్చ పెద్దది కావడంతో ఎంపీడీవో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటిం చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తమ సిబ్బందితో సర్దిచెప్పారు.

# తుమ్మరకుంటలో పీర్ల పండుగ ఉత్సవాలు

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండలం తుమ్మరకుంట గ్రామంలో ఈనెల 20 నుంచి పీర్ల పండగ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తుమ్మరకుంట గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 20న సాయంత్రం పీర్ల పండగ గుద్దిలి 24న తుమ్మరకుంట, తుమ్మరకుంటవారిపల్లెల్లో పీర్ల ఊరేగింపు 25న సామాడపల్లి, బొమ్మిరెడ్డిపల్లి, గజ్జలవారిపల్లెలో పీర్ల ఊరేగింపు 26న బండ మీద పల్లి (ఎగువ దిగువ) బురదవారిపల్లిలో పీర్ల ఊరేగింపు 27న రాత్రి తుమ్మరకుంటలో అన్నదాన కార్యక్రమం 28న పీర్లజల్ది, 30న మోనాళ్ళ శాస్త్రం, కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఉత్సవాలకు స్థానికులతో పాటు కర్ణాటక సరిహద్దు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నష్టపోయిన రైతులకు న్యాయం చేయండి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ నగర పంచాయతీ, గ్రామ వ్యవ సాయ కౌలు రైతులు కార్మికులకు వర్షబావ పరిస్థితుల కారణంగా నష్టపోయిన రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ మండల నాయకుడు మల్లికార్జునరెడ్డి తేజస్వినికి వినతిపత్రం అందజేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు నగర పంచాయతీలోని, మండలం గ్రామాల ప్రజలు నష్టపోయిన రైతులకు వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలని, 2023వ సంవత్సరం కరువు తుఫానులతో దెబ్బతిన్న పంటలకు పంటల బీమా పరిహారం రైతుల ఖాతాల్లో వేయాలని కోరుతూ, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన రాయలసీమ మరికొన్ని జిల్లాలలో రైతులు నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2021 వ సంవత్సరం సంబంధించి పంటల బీమా పరిహారం 2022లో జూన్లో రైతులకు ఖాతాలో జమ చేశారు అని గుర్తు చేశారు. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వర్షభావ పరిస్థితులు నేపథ్యంలో పంటలు దెబ్బ తినడంతో ప్రభుత్వం అనంతపురం కడప సత్యసాయి కర్నూలు నంద్యాల నెల్లూరు ప్రకాశం వంటి జిల్లాలలో 13మండలాలను కరువు మండ లాలుగా ప్రకటించినది, 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో వచ్చిన తుఫాన్ తో కృష్ణ గోదావరి డెల్టా ప్రాంతాల్లో చేతికి వచ్చిన వరి పంట దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలి

## మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సాత్రి లక్ష్మయ్య



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ కడప రిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న కదిరి ప్రభాకర్‌ని పరామర్శించి, నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి, భాధితుడికి రక్షణ కల్పించాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సాత్రి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కడప రిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రభాకర్‌ను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైందని కొంతమంది అగ్రకుల అహంకారులపై కఠినచర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి మాల మహానాడు జాతీయ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు కార్యాచరణ తీసుకుంటామని హెచ్చరించారు. బాధితుడు కదిరి ప్రభాకర్ పక్షాన జిల్లా కలెక్టర్‌ని కలిసి వాస్తవాలను తెలియ జేసి బాధితుడికి రక్షణ, రావలసిన రాయితీలపై చర్చిస్తామని తెలిపారు.

# ఫ్రైడే డ్రైడే నిర్వహించాలి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మున్సిపాలిటీలో స్టాప్ డయేరియా ప్రోగ్రాంలో భాగంగా దోమల నివారణ, పరిశుభ్రత కోసం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర రమణారెడ్డి పేర్కొ న్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల మున్సిపాలిటీలో శుక్రవారం ఉదయం పూలంగళ్ళ సమీపంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పర్యవేక్షించి సానిటరీ సెక్రటరీలు, సానిటరీ ఇన్స్పెక్టర్ స్టాప్ డయేరియా ప్రోగ్రాం పైన మాట్లాడుతూ దోమల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి వివరిం చారు. కలుషిత నీరు, ఆహారం వలన టైఫాయిడ్, డయేరియా ఒంటి వ్యాధులు వస్తాయని ప్రజలు పరిశుభ్రత పాటించే విధంగా వారికి అవ గాహన సదస్సులు నిర్వహించాలని తగు సూచనలు ఇచ్చి వాటిని తప్పకుండా పాటించాలని వారికి తెలియజేయడమైనది స్థానిక ముద్దనూరులో ఉన్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సందర్శించి మంచినీరు క్లోరినేషన్ చేసి ఇంటింటికి సరఫరా అయ్యే విధంగా చూడాలని సురక్షిత మంచి నీరు సరఫరా చేయడం కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు నీటిని వాటర్ టెస్టింగులు కూడా విధిగా చేయమని సంబంధిత ఏఈలను ఆదేశించడం జరిగినది. సచివాల సిబ్బంది పట్టణంలో ఉన్న ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# విద్యార్థి సంఘాలకు సహకరించని ఎంఈఓ



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు నాడు నేడు పనులు అసంపూర్తిగ ఉన్నాయని, వాటి విషయంగా వెళితే ఎంఈఓ సహకరించడం లేదని, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రంపల్లి అజయ్ అన్నారు. ఈ సందర్భంలో ఆయన మాట్లా డుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో అనేక పాఠశాలలు నాడు నేడు పను లు మధ్యాంతరంగా ఆగిపోయి ఉన్నాయి. వాటి విషయంగా ఎన్నో సార్లు ఎంఈఓ పుల్లయ్యను కలిసి నాడు నేడు పనుల అవకతవకల గురించి మాట్లాడాలని ఎన్నిసార్లు ప్రయత్నం చేసినా కానీ ఆయన ఆఫీసులో ఎన్నడూ కనిపించలేదు. శుక్రవారం ఉదయం ఉన్నారని తెలుసుకొని ఆయన దగ్గరికి వెళ్లి విషయాలు తెలుసుకుందాం అనుకుంటే ఆయన నేను బిజీగా ఉన్నాను తర్వాత రండి అని చెప్పడం జరిగింది రెండు నిమిషాలు మాట్లాడి వెళ్తాం సార్ అనగానే మీరు చదువుకున్నారు కదా మీకు కామన్ సెన్స్ లేదా బుద్ధి లేదా అని మాట్లాడుతూ చెప్తే అర్థం కాదా వెళ్ళమని దబాయించారని వారు అన్నా రు. విద్యార్థి సంఘాలు నాయకులతోనే ఇష్టం వచ్చినట్టు మాట్లాడే ఎంఈఓ సాధారణ విద్యార్థుల తల్లిదండ్రులతో ఏ విధంగా మాట్లాడి వారి సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారని వారన్నారు. ఎన్నో ఏళ్లుగా పాఠశాలల్లో మరుగున పడి ఉన్న అనేక సమస్యలను పట్టించుకోని ఎంఈఓ కు అధికారం అవసరమా ఎంఈఓగా ఉండే అర్హతలేని వారందరూ అధికారం చేతపుచ్చుకొని ప్రజల నెత్తిన భారంగా మారుతున్నారు. ఒక ప్రాంతంలోనే సరిగా పని చేయలేని వారికి ఇంచార్జీగా మరో ప్రాంతంలో బాధ్యత ఇవ్వడం సరికాదని, ఇలాంటి వారిపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘంలుగా ఆందోళనకు పిలుపు ఇస్తామని అన్నారు.

# అసత్య ప్రచారాలకు పాల్పడవద్దు

## నియమం ప్రకారమే విద్యార్థులకు అవకాశం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం బాలుర అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాలలో ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారమే విద్యార్థులకు మార్కులు ఆధారంగా పరీక్షలు రాసిన వారికి ముందు గా అప్లై చేసుకున్న వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రిన్సిపల్ మన్సూరాలి తెలిపారు ఇటీవల కాలంలో తమ పిల్లలు ఉన్నారు వారికి సీట్లు కేటాయించండి అంటూ వివిధ సంఘాల పేర్లతో మా పిల్లలకు సీటు ఇవ్వకుం టే మీ పై అధికారులతో చెబుతాము వంట పారిశుద్ధ్యం నీటి వసతులు సరిగా లేవని కొంతమంది బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇలా ఇంకోసారి ఎవరు బెదిరింపు చర్యలకు పాల్పడిన పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టడం జరుగుతుందని పాఠశాలలో చదువుకోవాలని వస్తున్న ప్రతి ఒక్కరూ పేద పిల్లలే ఉంటారని ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు వివిధ సంఘాల పేర్లతో స్వార్థపూరితమైన బెదిరింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు

# అడవి పై అక్రమార్కుల కన్ను

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: పైన పటారం లోన లొటారం అనే సామెతకు అచ్చు గుద్దేలా సరిపోయే శాఖ ఏంటి అంటే టక్కున గుర్తొచ్చేది అటవీ శాఖ. అడవులను కాపాడుతున్నాం, అడవి సంపదను కాపాడుతున్నామంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసేది తక్కువ చెప్పుకునేది ఎక్కువలా అటవీ శాఖ పరిస్థితి తయారైంది. ఇంతలా ఈ శాఖ గురించి ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే అటవీ భూములను కొన్ని నెలల నుంచి ఆక్రమించుకొని బోర్లు వేసి సాగు చేసుకునేందుకు సిద్ధమైన అటువైపు కన్నెత్తి కూడా చూడని అటవీశాఖ అధికారుల వ్యవహారం చూస్తుంటే పనితీరు ఇట్టే అర్థమవుతుంది. వివరాల్లోకి వెళితే పుల్లంపేట మండలం అనంతసముద్రం రెవిన్యూ విలేజ్ లోని 1301 సర్వే నంబర్ లోని అటవీ భూమిని కొందరు అనేక రోజులుగా ఆక్రమించుకొని, చెట్లకు తొలగించి, చదును చేసి బోర్లు వేసి మరి కంచె వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న మరి అటవీశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోలేదు అర్థం కాని పరిస్థితి. మారుమూల ప్రాంతంలో ఉన్నందువలన పట్టించుకోలేదు లేక ఆక్రమణ జరుగుతుందని తెలిసిన పట్టించుకోలేదో, లేక నాయకులకు భయపడి అటువైపు కన్నెత్తి చూడలేదో తెలియదు కానీ విలువైన అటవీ భూములు మాత్రం కబ్జా కోరల్లో చిక్కుకొని విలవిలాడుతున్నాయి. శుక్రవారం వెలుగులోకి వచ్చిన ఈ అటవీ భూమి ఆక్రమణలో దాదాపు పది ఎకరాల మేర భూమి చదును చేసి సాగుకు సిద్ధం చేసిన పట్టించుకోలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే ఇదే ప్రాంతంలో అనేకమంది అటవీ భూములను ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం పుల్లంపేట తాహసిల్దార్ వెంకట నారాయణ చొరవతో రెవిన్యూ అధికారులు అక్కడ పర్యటించడంతో అటవీ భూమి ఆక్రమణ వెలుగులోకి వచ్చింది. మరి అటవీ భూములను కాపాడ తాం అంటూ విధులు నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు తెలియజేస్తున్నారు.

### ఆక్రమణల తొలగింపు

అనంతసముద్రం రెవిన్యూ విలేజ్ లోని 1301 సర్వే నెంబర్లు అటవీ భూమిని ఆక్రమించుకున్న ప్రాంతంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు పర్యటించారు. వీఆర్వో, సర్వేయర్, వీఆర్ఏలు తాహసిల్దార్ ఆదేశాలతో ఆక్రమణ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ కంచి వేసేందుకు ఏర్పాటుచేసిన స్తంభాల తొలగించారు. ఆ ఆక్రమణ స్థలం అటవీ శాఖకు సంబంధించి ఉండడంతో రెవెన్యూ అధికారులు ఆక్రమణ జరగకుండా చర్యలు తీసుకున్నారు. అయితే అటవీ శాఖ సంబంధించిన భూమి అయినా, రెవెన్యూ శాఖకు సంబంధించిన భూమి అయినా తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని, అందుకే సమాచారం అందిన వెంటనే ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించేందుకు అధికారులను పంపామని, ఎవరైనా భూ ఆక్రమణ చేస్తే కఠిన చర్యలు తప్పవని తాహసిల్దార్ వెంకటరమణ తెలియజేశారు. అటవీ భూములపై పూర్తి అధికారం అటవీ శాఖకు చెందుతుందని ఆయన తెలియజేశారు.



### అటవీ భూములపై పర్యవేక్షణ కరువు

అటవీ శాఖకు చెందిన భూములపై కబ్జాదారులు కన్ను వేసి నెలల తరబడి చదును చేసి, బోర్లు వేసి పంటలు సాగు చేసేందుకు సిద్ధమవుతున్న మరి ఆ భూములను కాపాడేందుకు అటవీ శాఖ నుండి పర్యవేక్షణ లేదన్నది అటవీ శాఖ భూములు కబ్జా అవుతున్న తీరును చూస్తే ఇట్టే అర్థమవుతుంది. అటవీ భూములు మారుమూల ప్రాంతాలలో ఉండడంతో పండుగ సమయాలలోనూ, సెలవు సమయాలలోనూ, వర్షాలు పడిన సమయాలలోనూ భారీగా కబ్జాకు గురవుతున్నాయి. మరి అటవీశాఖ భూములను కాపాడవలసిన అధికారులు అప్పుడప్పుడైనా స్థానికులతో కలిసి సమాచారం సేకరించి పర్యవేక్షిస్తే అటవీ భూములైనా మిగులుతాయని లేదంటే రెవిన్యూ భూముల మాదిరే అటవీ భూములు కూడా ఆవిరిపోయే అవకాశం ఉందని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి పుల్లంపేట మండలంలో కబ్జా చేసేందుకు ప్రభుత్వ భూములు పూర్తి అయిపోయి ఇప్పుడు అటవీ శాఖ భూములపై పడడంతో అడవిలో అన్నలు మాదిరిగా అడవినే ఆక్రమించుకునేందుకు అక్రమార్కుల ప్రయత్నాలను ఇప్పటికైనా అటవీ శాఖ అడ్డుకుంటుందేమో వేచి చూడాలి. అటవీ శాఖ అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదలి అటవీ భూములను కాపాడుకునేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## అభివృద్ధి పై అధినేతతో ముక్కా

మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధిపై టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సమావేశమై పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు అన్నివిధాలుగా రైల్వే కోడూరు అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారని ఇన్‌చార్జ్ తెలియజేశారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, ప్రస్తుతం అభివృద్ధి దిశగా నడపాలంటే కొన్ని సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఉందని, అందుకే అధినేత దృష్టికి చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువెళ్లామని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి, గాలేరి నగరి కాలువా పనులు, రోడ్ల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కోడూరు టూ వెంకటగిరి రోడ్డు విస్తరణ, పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేయాలని కోరామని, అందుకు త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి తెలియజేశారని ఆయన తెలిపారు.

## ఆస్తి పంచలేదనే తండ్రిని హత్య చేశాడు

### నిందుతుని అరెస్ట్ చేసిన పోలీసులు



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : ఆస్తిలో వాటా పంచలేదని కక్ష్య పెంచుకున్న కన్నకొడుకే తండ్రిని కారుతో గుద్ది హత్య చేశాడని డిఎస్పి ప్రసాద్ రెడ్డి, సీఐ యువరాజు, ఎస్ఐ వెంకటసుబ్బయ్య లు తెలిపారు. మదనపల్లె వీవర్స్ కాలనీ వద్ద గురువారం జరిగిన నీరుగట్టుపల్లె కు చెందిన వడ్డీవ్యాపారి చిన్న రెడ్డెప్పరెడ్డి హత్య కేసులో శుక్రవారం మృతుని పెద్ద కొడుకు (నిందితుడు) రఘునాథరెడ్డి(29)ని స్థానిక అన్నమయ్య సర్కిల్లో సీఐ, ఎస్ఐలు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ ప్రసాద్ రెడ్డి అరెస్ట్ కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. నిందితుడు రఘునాథ్ రెడ్డి ఆన్ లైన్ ట్రేడింగ్ లో షేర్స్ కొనడం, అమ్మడం ద్వారా చాలా వరకు నష్టపోయాడు. ఇందుకోసం సుమారు రూ. 16 లక్షలకు పైగా అప్పులు చేశాడు. అప్పు తీర్చే మార్గం లేక తన తండ్రిని ఆస్తిలో వాటా కోరాడు. ఆస్తిలో వాటా ఇవ్వనని తండ్రి చెప్పడంతో అప్పులు తీర్చే మార్గం లేక చివరకు కన్న తండ్రిని కారుతో గుద్ది చంపినట్లు డిఎస్పీ తెలిపారు. మృతుడి చిన్న కుమారుడు శంకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తండ్రిని హత్య చేసిన రఘునాథరెడ్డిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కారును సీజ్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు.

## కులమతాలకు అతీతంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలి



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో శుక్రవారం రోజు రొట్టెల పండగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈద్గా వెనకవైపు ఉండే జమాలుల్లా బాబా దర్గాలో పూలచాదర్ ను దర్గాపై కప్పి దర్గా మౌళిసాబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ ప్రజలందరూ కులమతాల కచ్చితంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. రొట్టెల పండుగ సందర్భంగా దర్గా దగ్గరికి వచ్చిన వందలాది మంది మహిళలు పలు సమస్యలను మంత్రికి విన్నవించారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల కాధర్ బాషా మరియు మైనారిటీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



కలికిరి, మేజర్ న్యూస్ : కలికిరి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇస్కాన్ వారు పంపుతున్నటువంటి భోజనం పిల్లలకు సరిపోవట్లేదని సంబంధిత అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహారం తక్కువగా ఉన్నదని కూరలు కూడా సరిపోయినంత లేవని ఎంఈఓ మరియు హెడ్మాస్టర్ మీద ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం గురుకుల పాఠశాలలో భోజన పథకాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం సచివాలయం 1 నందు రికార్డుల పరిశీలించి, సమయపాలన పాటించి ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలపై అధికారుల మాట తీరు బాగుండాలని తెలిపారు. పెండింగ్లో ఉన్నటువంటి కుల ధృవీకరణ పత్రాలు సుమోటో కింద త్వరితగతిన సంపూర్ణం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మర్రికుంటపల్లి సచివాలయం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందికి సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, తాసిల్దార్ విజయ కుమారి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపులాపురంలో నీటి కష్టాలు

మొదటిపేజీ తరువాయి

కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సి గోపులాపురం గ్రామంలో గత మూడు రోజులుగా త్రాగునీరు రాక గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు, గత మూడు రోజుల నుంచి ఈ గ్రామానికి రావలసిన నీరు రావడం లేదు గ్రామానికి సమీపం నుంచే ఎర్రగుంట్లకు నీరు వెళ్లేందుకు పైపులను ఉన్న నీరు ఇక్కడకి ఎందుకు రాలేదో అర్థం కావడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, నిరు ప్రధానమని ఆ నీరు లేకపోతే మా పరిస్థితి ఏంటని అధికారులు నీరు అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు, వర్షాలు పడుతున్నప్పటికీ గోపులాపురానికి నీటి కష్టాలు తప్పని పరిస్థితి, గోపులాపురం లొ మనుషులకు త్రాగునీరు లేదు, ఇటు పశువులకు నీరు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఇంత నీటి కష్టాలు పడుతున్న ఏ ఒక్క అధికారి కూడా ఆ గ్రామం వైపు దొంగ చూడడం లేదని ఆ గ్రామస్తులు చెప్పుకొచ్చారు, నీటి కష్టాలు తీర్చుకునేందుకు గ్రామ పొలాల్లో రైతుల మోటార్ల వద్ద నీరు ఇటు మనుషులకు అటు పశువులకు దాహం తీర్చేందుకు తెచ్చుకుంటున్న గత మూడు రోజుల నుంచి ఇదే పరిస్థితిని ఇలా మోటార్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాలంటే చాలా కష్టంగా ఉందంటు గ్రామస్తులు తెలుపుతున్నారు, త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు, అలాగే పశువులు ఎలా జీవించాలంటూ ఆ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నీరు వచ్చేలా చేయాలని గ్రామస్తులు వేడుకుంటునారు.

## అన్నమయ్య జలాశయం పూర్తయ్యేనా?!



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జలాశయ పునర్నిర్మాణంపై ప్రజలు గంపెడాశలతో ఎదురుచూస్తున్నారు. 2021వ సంవత్సరంలో వచ్చిన వరదలకు డ్యాం మట్టికట్ట తెగిన విషయం తెలిసిందే. అప్పటి పాలకులు రెండేళ్లలో జలాశయాన్ని తిరిగి నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదు. కొంతకాలంగా ప్రాజెక్టులోకి విపరీతంగా వరదరావడంతో ఆ నీటిని వదిలేం దుకు సరిపడా గేట్లు లేవని అధికారులు వాపోతున్నారు. ప్రభుత్వం మారడం తో ప్రాజెక్టు పూర్తవుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ఎంపీపీ,జడ్పీటీసీలు రాజీనామా చేయాలని టిడిపి నిరసన

### మరోసారి వాయిదా పడిన మండల సర్వసభ సమావేశం



కురబలకోట,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలంలో ఈ నెల 12వ తేదీ మండల సర్వసభ సమావేశాన్ని ఏర్పాటు చేసి కోరమ్ లేక సమావేశాన్ని మండల అధికారులు రద్దు చేసిన విషయం తెలి సిందే. తిరిగి అ సమావేశాన్ని 19వ తేదీ శుక్రవారం ఏర్పాటు చేయగా మరోసారి కురబలకోట మండల సర్వసభ సమావేశం వాయిదా పడింది. అన్న మయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమా నించిన ఎంపీపీ దస్తగిరి, జడ్పీటీసీ బైసాని జ్యోతి, ఆమె భర్త బైసాని చంద్రశేఖరులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ అక్కడికి చేరుకు న్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు ఎవరూ సభకు హాజరు కాలేదు. దీంతో సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ తెలి పారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల టిడిపి ఎన్నికల కో-ఆర్డినేటర్ మల్లికార్జున నాయుడు, టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఎల్లారెడ్డి, డి.ఆర్. వెంకటరమ రెడ్డి, పిచ్చల వాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర,బీసీ సెల్ అధికార ప్రతినిధి సదాశివ, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, పులగంటి సూరి, కామకోటి ప్రసాద రావు, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి సదాశివ, పార్లమెంట్ కార్యదర్శి మోహనరెడ్డి,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డిశేఖర్, బిజేపీ రాజారెడ్డి,బూత్ ఇంచార్జి లక్ష్మన్న, ఉత్తరాది శ్రీనివాసులు, మునీంద్ర, శంకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి చంద్ర శేఖర్ రాజు, శివశంకర్, నరసింహులు, మల్లికార్జున, ఆలంవల్లి టీడీపీ కార్యకర్తలు, నాయకుల పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని తహశీల్దారుకు వినతి



సుండుపల్లి మండల కేంద్రంలోని అగ్రహారం సమీపంలోని రోజు రాత్రి సమయాలలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని. అనేక పర్యాయాలు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అధికారులకు తెలియజేసిన పట్టించు కోలే దని భాజపా అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ తెలిపారు. భాజపా మండల పార్టీ తరపున తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అధికారులు మేల్కొ ని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని, ఇదే కొనసాగితే అన్నది నీ ఆనుకుని ఉన్న పొలాలకు కొత ఏర్పడి రైతులు తీవ్రంగా నష్టపోతారని, భూ గర్భ జలాలు కూడా అడుగంటి పోయే ప్రమాదం కూడా ఉందని, వీట న్నిం టినీ దృష్టిలో ఉంచుకొని మండల అధికారులు ఇసుకాసురుల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పైఅధికా రులను కలిసి మండల అధికారుల నిర్లక్ష్యపు ధోరణిని వివరించాల్సి ఉంటుం దని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయన వెంట స్టేట్‌కౌన్సిల్ మెం బర్ సుబ్బ రాజు, సీనియర్ నాయకులు గోపాల్‌రాజు, సత్యం నాయుడు, సుబ్బరామ రాజు, తెదేపా నాయకులు సురేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేసిన సచివాలయ ఉద్యోగులు



జమ్మలమడుగు మేజర్ న్యూస్: శుక్రవారం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని సచివాలయ ఉద్యోగులు డిజిటల్ అసిస్టెంట్ పంచాయతీ సెక్రెటరీ గ్రేడ్ - 6 ఉద్యోగులు టెక్నికల్ క్వాలిఫికేషన్ కలిగిన ఉద్యోగస్తులను వివిధ రకాల శాఖలలో జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని వినతిపత్రం అంద జేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూస్తామని తెలిపారు.

## వైస్ ఛాన్స్‌లర్‌గా వైవియూ ప్రొఫెసర్ షావలి ఖాన్



కడప వైవీ యూ మేజర్ న్యూస్: కర్నూలు డా అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ గా యోగి వేమన విశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ పిఎస్ షావల్లి ఖాన్ నియమితులయ్యారు. ఆచార్య షావలిఖాన్ విశ్వ విద్యాలయంలో పలువిభాగాల డీన్‌గా పనిచేయ డంతో పాటు ప్రధానాచార్యులుగా కొన సాగుతు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపకులపతుల నియామ కంలో భాగంగా ఆచార్య షావలిఖాన్‌కు ఈ బాధ్య తల అప్పగించారు. యోగివేమన విశ్వ విద్యాల యం నుంచి ఇద్దరి వీసీలు నియామకం కావడం గమనార్హం. నూతన ఉప కులపతి ఆచార్య షావలి ఖాన్‌కు విశ్వవిద్యాలయం నుంచి అధ్యాపకులు, పరిశోధకులు బోధనేతర సిబ్బంది శుభాకాం క్షలు తెలిపారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి రూరల్ మండలం, పోతబోలు గ్రామ పంచాయతీ శానిటోరియం వద్ద నిర్మాణంలో వున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల పనుల నాణ్యత, పురోగతిపై ఎమ్మె ల్యే యం.షాజహాన్ బాషా క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు. శుక్రవారం మెడికల్ కళా శాల భవన నిర్మాణ పనుల్లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షిం చారు. కళాశాల ఏ పద్ధతిలో నిర్మిస్తున్నారని ఆరా తీశారు.నిర్మాణ పనుల్లో జరిగిన కట్టడాలు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించ లేదని, పిల్లర్ల ఆకారం సరిగ్గా లేదని,ఇటుకలు,ఇసుకలో నాణ్యత లేదని వెంటనే ఎవరైతే వాటిని సర ఫరా చేశారో వారిపైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం జరుగుతున్న పనులన్నింటిని నిలిపి వేయా ల్సిందిగా స్పష్టం చేశారు. ఇప్పటి వరకు జరిగిన పనుల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ టీం వచ్చి పరిశీలించవలసిందిగా అధికారులకు సూచించారు. వారి నుండి నివేదిక వచ్చిన అనంతరం పనులు చేపట్టాలన్నారు. ప్రభు త్వ మెడికల్ కళాశాలలో ఎంతో మంది విద్యను అభ్యసించడంతోపాటు, వేలాది మంది రోగులకు వైద్య సేవలు అందించే అవకాశాలు వుంటాయని, భవన నిర్మా ణంలో పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు, బాలుస్వామి, నాగూర్ వలి, షంషీర్, సూదిళ్ల సుధాకర్, చల్లా నరసింహులు, బీరం గురునాథ్ యాదవ్, జీవి నాయుడు నిర్మాణ సిబ్బంది, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి ఐదేళ్ల పాలనలో అక్రమాలు, దందాలే

### టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ వైసిపి పరిపాలనలో ఐదేళ్లపాటు వారి ఇష్టం వచ్చినట్టు అక్రమాలు దందాలు చేసి దోచుకున్నారని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు శుక్రవారం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో మీడియా సమావేశం నిర్వహించిన టిడిపి ఇన్చార్జ్ భూపేష్ సుబ్బ రామిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్ర మాలు, దందాలు జరిగాయన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసిపి నేతలు భూదోపిడికి పాల్పడ్డారన్నారు. రుషికొండలో 500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజాధనాన్ని వృద్ధా చేశారన్నారు. భూహక్కుపత్రం పేరుతో ప్రచారానికి 13 కోట్లు ఖర్చు చేశారన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండెసి ఎక రాలు నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ళు ఇచ్చుకున్నారన్నారు. కొండలను సైతం జగన్‌రెడ్డి ప్రభుత్వం అనకొండలా మింగేసిందన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు అక్రమంగా ఇసుక, గ్రావెల్‌ను తవ్వేశారన్నారు. వందలాది టిప్పర్‌లతో ఇసుక ను ఇతర రాష్ట్రాలకు తరలించారు. ఉచిత ఇసుక విధా నాన్ని రద్దుచేసి భవన నిర్మాణ కార్మికులను సంక్షోభంలో నెట్టేశారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలు నిర్ణయించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## పత్తి పంట పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



పెండ్లిమర్రి మండలం చెన్నమ రాజుపల్లి గ్రామంలోని నాగేశ్వర్ రెడ్డి రైతు పత్తి పంట ను జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు పరిశీలించారు. పేను బంక పచ్చదోమను నివా రిం చడానికి ప్రకృతి వ్యవసా యం పద్ధతిలో పిచికారి చేయిం చడం జరిగింది. దోమను నివారణకు పసుపు తెలుపు పల్లాలు, పక్షి స్థావరా లును అదేవిధంగా ఎర పంటగా ఆముదం పంటను వేస్తే ప్రధాన పంట కు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ కషాయలు షాపును దేశీ ఆవును పరిశీలించడం జరిగింది. కొత్తగిరియపల్లి గ్రామంలోని నాగారత్నమ్మ వేసిన సూర్య మండలం మోడల్‌లో వేసిన 22రకాల ఆకుకూరలు కూరగాయలను పరిశీలించి వాటిని అంగ న్వాడీ పిల్లలకు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బం దికి ఖరీఫ్ అక్షన్ ప్లాన్ చెప్పడం జరిగింది వారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రామకృష్ణమ రాజు మండల వ్యవసాయ అధికారి చిన్న ఓబులేసు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పైప్ లీకేజీతో వృధా అవుతోన్న నీరు... పట్టించుకోని అధికారులు



మేజర్ న్యూస్ చెన్నూరు : ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించా లనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తోంది.కానీ త్రాగునీటి వృధాను అరికట్టడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వారి నిర్లక్ష్యం కారణంగా రోజుల తరబడి త్రాగునీరు వృధాగా పోతున్నాయి.చెన్నూరు మండల పరిధిలోని రుద్రభారతి పేటలోని రామాలయం వద్ద చాలా రోజుల నుండి తాగునీటి సరఫరా పైపు లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది.త్రాగునీటి నీరు లీకేజీ అవ్వడం వల్ల లికేజీ నీరు రోడ్డు పైకి చేరి ఆ ప్రాంతమంతా గుంతలు ఏర్పడి బురదమయంగా మారింది.కానీ దీని గురించి ఏ ఒక్క అధికారి,ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజుల తరబడి త్రాగునీరు వృధాగా పోతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే వర్షాలు పడుతుండడంతో వర్షపు నీరు పైపు లికేజీతో త్రాగునీటి కలుషితమైతే రోగాల భారిన పడే అవకాశం ఉంది. దోమలు చేరి విషజ్వరాలు ప్రభలే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ లీకేజీని గుర్తించి త్రాగునీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శాంతి భద్రతల పరిస్థితి రోజు రోజుకు క్షీణిస్తోంది

### చంద్రబాబు ప్రభుత్వం వెంటనే శాంతి భద్రతలపై శ్రద్ధ చూపాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోందని ఏపిసిసి మీడియా ఛైర్మన్, సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలు, మానభంగాలు, హత్యలు నిత్యకృత్యాల తయారైందన్నారు. గత పాలనలో అరాచక ఆంధ్రప్రదేశ్ అయిందని, ప్రజలు ఆ పాలనకు స్వస్తి పలికి, కూటమికి అధికారమిచ్చారన్నారు. అయితే కూటమి పాలనలో శాంతి భద్రతలు మరింత క్షీణించాయని తులసిరెడ్డి ఆవేదన చెందారు. చంద్రబాబు ప్రభుత్వం వెంటనే శాంతి భద్రతలపై శ్రద్ధ చూపాలని, లేకుంటే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే టిడిపి కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

**అన్నా క్యాంటిన్లు గ్రామాల్లో ఏర్పాటు చేయాలి.**

అన్నా క్యాంటిన్లు వచ్చే ఆగస్టు 15న పట్టణ, నగరాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని తులసిరెడ్డి అన్నారు. అయితే పేదలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నారని, అన్నా క్యాంటిన్లు గ్రామాల్లో కూడా ఏర్పాటు చేయాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామీణ, పట్టణ విధ్యార్థులకు అమలు చేస్తున్నట్లుగానే, అన్నా క్యాంటిన్లు గ్రామీణ, పట్టణ పేదలకు అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు.

# రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు జమ చేయాలి



బద్వేలు, మేజర్‌న్యూస్: రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు జమ చేయాలి, పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించాలి.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేల్ తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన ఏపీ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతుల ఖాతాలో జమ చేయాలని, ఉపాధి పనులు 200 రోజులకు పెంచి రోజు కూలి రూ. 600 అమలు చేసి పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులను తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు డి. వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం బద్వేల్ తహసిల్దార్ మధుసూదన్ రావుకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కూటమి మెజార్టీతో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గత ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు తోడు సూపర్ సిక్స్ పేరుతో కూటమి ఇచ్చిన హామీలను కూడా పెద్ద ఎత్తున ప్రభావం చూపాయని వారు తెలిపారు. గత ఖరీఫ్ రబీ సీజన్లలో వర్షాభావంతో ఒకవైపు కరువు అయితే, మరోవైపు డిసెంబర్ లో వచ్చిన తుఫాన్‌తో పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వారు తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని ఈ ఖరీఫ్ లో వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుందని వారు అన్నారు. సున్నా, పావలా వడ్డీ రాయితీలు ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో వడ్డీ అసలు కట్టాలని రైతులపై బ్యాంకులో ఒత్తిడి చేసి వసూలు చేస్తున్నాయని వారు అన్నారు.వడ్డీ రాయితీ విడుదల చేసి రైతుల ఖాతాలో వెయ్యాలని, ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రకటించిన పెట్టుబడి సహాయం కింద ఇస్తామన్న రూ.20 వేలను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని వారు కోరారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే జీవో నెంబర్ 22ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు భూ యజమానితో సంతకం నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు భరోసా ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా ఉంటే అన్ని సంక్షేమ పథకాలు కౌలు రైతులకు వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఓబులేసు, రామ్మోహన్, అరవిందు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

### తనిఖీ చేసిన జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, సర్పంచ్



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు ఉపాధ్యాయులతో, పిల్లలతో మాట్లాడి తగు సూచనలు అందజేశారు. విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాల గురించి, బోధన గురించి, భోజన వసతుల గురించి అడిగి తెలుసుకుంటూ వారు చెప్పిన సమాధానానికి సంతృప్తి చెందారు. అదే సమయంలో అక్కడ ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపును పర్యవేక్షించారు. ఆరో తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థినిలకు హోమ్ సిక్ ఫీల్ కాకుండా ఉండడానికి ధైర్యం చెప్పారు. తరగతి గదిలో ఉన్న డిజిటల్ బోర్డులను అలాగే వాటి పనితీరును గమనించి వాటి ఉపయోగాలను టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు నాగ మల్లేశ్వరి, ఉపాధ్యాయులు రెడ్డమ్మ, పద్మావతి తదితరులకు తగు సలహాలు సూచనలు అందించారు.

# పుల్లంపేట మండల అభివృద్ధికి సహకరించండి

### నారా లోకేష్‌కు ఆరే సుధాకర్ వినతి



పుల్లంపేట, మేజర్‌న్యూస్: అనేక సంవత్సరాలుగా అభివృద్ధి లేకుండా ఉన్న పుల్లంపేట మండలం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిపై చొరవ చూపాలని రాష్ట్ర మంత్రి, టిడిపి యువ నాయకులు నారా లోకేష్ కు పుల్లంపేట మండలం టిడిపి అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు విన్నవించారు. విజయవాడలో నారా లోకేష్ ను కలిసిన సుధాకర్ పలు విషయాలపై చర్చించారు. మండలంలో పార్టీ పటిష్టత, గత ఎన్నికలలో వచ్చిన ఫలితాలు అలాగే మండలంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన సేవల గురించి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా పుల్లంపేట మండల టిడిపి అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు మాట్లాడుతూ రైల్వే కోడూరు ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సహకారంతో పుల్లంపేట మండలం ను అభివృద్ధి చేసుకునేలా కృషి చేస్తామని, అందుకే తమకు అత్యంత ఆప్తుడైన నారా లోకేష్ ను కలసి పుల్లంపేట మండలంలో పార్టీ పటిష్టత, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన దృష్టికి తీసుకు వెళ్ళామని, అనేక సంవత్సరాలుగా వైఎస్సార్ సీపీ నాయకులు పుల్లంపేట మండలాన్ని ఆసరాగా చేసుకుని అభివృద్ధిని పక్కనపెట్టి సంపాదనే ధ్యేయంగా ఎందుకు వెళ్లి అవినీతితో కోట్ల రూపాయలు గడించారని, మండల కేంద్రంలో కనీసం బస్టాప్ లు కూడా లేకపోవడం దురదృష్టకరమని, అలాగే మండల వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, వాటన్నిటిని పరిష్కరించేందుకు తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఇంచార్జ్ సహకారంతో టిడిపి అధినేతల ఆశీస్సులతో ముందుకు వెళ్తామని, రాబోయే ఐదేళ్లలో అనేక సంవత్సరాలుగా వెనుకబడి ఉన్న పుల్లంపేట మండలంకు అభివృద్ధి పలాలను అందించి, తిరిగి వచ్చే ఎన్నికల్లో మండలంలో భారీ మెజార్టీ దక్కేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ప్రతి నాయకుడు కార్యకర్త పార్టీని బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కార్యక్రమాలను చేపట్టాలని, భవిష్యత్తులో టిడిపి ఆధ్వర్యంలో కూటమి నాయకులందరికీ కలుపుకొని పోయి పుల్లంపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన తెలియజేసారు.

# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

### సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

### ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్ననాటి నుండే వినూత్నంగా ఆలోచించే విధానాన్ని పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతుల విద్యార్థులకు ప్రాజెక్టుల ప్రదర్శన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇతరులతో పోటీపడి బాగా చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విజయభాస్కర్, దేవ ప్రసాద్ రెడ్డి, జోసెఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు చేస్తే సహించేదిలేదు

### దళిత ఫోరం చైర్మన్ భూషి పాటి కిశోర్ కుమార్



కడప అర్బన్, మేజర్ న్యూస్: దళితులపై దాడులు ఆపకు పోతే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమని పెన్న పేరూరు దళితుడు కదిరి ప్రభాకర్ ఏం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని కడప జిల్లా దళిత ఫోరం చైర్మన్ భూషి పాటి కిశోర్ కుమార్ హెచ్చరించారు గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం లో దళిత ఫోరం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో "దళితులపై దాడులు తీసుకోవాల్సిన చర్యలు" అన్న అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కిశోర్ కుమార్ మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరుకు చెందిన దళితుడు కదిరి ప్రభాకర్ పై వేడి నూనెతో దాడి జరిగి పది రోజులు కావస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, హెూం మంత్రి వంగల పూడి అనిత లు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు దళితుల పై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోక పోతే ఆత్మాహుతి దళాలుగా మారి అగ్రవర్ణ దురహంకారాన్ని ఎదుర్కొం టామని చెప్పారు ప్రభాకర్ కు జరిగిన నష్టానికి ఆ కుటుంబం లో ఒకరికి ఉద్యోగం, జీవనోపాధి కోసం మూడు ఎకరాల సాగు భూమి 20 లక్షలు నష్టం పరిహారం చెల్లించా లని డిమాండ్ చేశారు దీనికి సంబం ధించిభవిష్యత్తుకార్యాచరణరూపొందిస్తామని చెప్పారుఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు బి నా రాయణ రెడ్డి, బిఎస్పీ నాయ కులు సగిలి గుర్రప్ప,రాయ లసీమ ఎస్సీ ఎస్టీ హ్యూమన్ రైట్స్ ఫోరం కన్వీనర్ జె వి రమణ,చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున,టి డిపి దళిత నాయకు డు కొండా సుబ్బయ్య, సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సిపిఎం నాయకులు రామ్మో హన్, హేతు వాద సంఘం నాయకులు సిఆర్వీ ప్రసాద్, గ్రేటర్ రాయల సీమ నాయ కులు బండెల ఓబయ్య ,సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ జిల్లా నాయకులు డబ్ల్యూ రాము, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కె మునెయ్య,మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు గోర్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి స్వర్ణ లక్ష్మీ నారాయణ, వెంకట రమణ, రవికుమార్,అంజి, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు

# పత్తి పంట పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలం చెన్నమరాజుపల్లి గ్రామంలోని నాగేశ్వర్ రెడ్డి రైతు పత్తి పంటను జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు పరిశీలించారు. ఈకార్యక్రమంలో పత్తి పంట ను పరిశీలించి పేను బంక, పచ్చదోమను నీవరించడానికి ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో నీమాస్త్రం ను పిచికారీ చేయించడం జరిగింది. దోమను నివారణకు పసుపు తెలుపు పల్లాలు మరియు పక్షి స్థావరాలును అదేవిధంగా ఎర పంటగా ఆముదం పంటను వేస్తే ప్రధాన పంటకు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ కషాయలు షాపును మరియు దేశీ ఆవును పరిశీలించడం జరిగింది. కొత్తగిరియపల్లి గ్రామం లోని నాగా రత్నమ్మ వేసిన సూర్య మండలం మోడల్ లో వేసిన 22 రకాల ఆకు కూరలు కూరగాయలు లను పరిశీలించి వాటిని అంగన్వాడీ పిల్లలకు వినియోగించుకోవాలని తెలపడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కి ఖరీఫ్ ఆక్షన్ ప్లాన్ చెప్పడం జరిగింది వారికీ తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రామకృష్ణమ రాజు మండల వ్యవసాయ అధికారి చిన్న ఓబులేసు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కమలాపురం రైల్వే స్టేషన్ నందు అన్ని రకాల రైళ్లను నిలపాలి



కమలాపురం మేజర్ న్యూస్ : కమలాపురం రైల్వే స్టేషన్ నుంచి వెళ్లే అన్ని ప్యాసింజర్లను ఇక్కడ నిలుపుదల చేయాలని బిజెపి కిసాన్ మోర్చా నాయకులు సతీష్ చంద్ర తెలిపారు, శుక్రవారం కమలాపురం రైల్వే స్టేషన్ లో రైల్వే డెవలప్మెంట్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ రెడ్డి విజయభాస్కర్ నరేష్ నాయుడు అర్జున్ రెడ్డి తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కమలాపురం రైల్వే స్టేషన్ నందు రాయలసీమ ఎక్స్ప్రెస్ .హరిప్రియ ఎక్స్ప్రెస్. చెన్నై ఎగ్మోర్. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్ప్రెస్. అన్ని రకాల రైళ్లను నిలిపేవారని కానీ కరోనా వల్ల కమలాపురంలో వివిధ రకాల రైళ్లను నిలుపుదల చేయలేదన్నారు అయితే ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు అనేక మంది ప్రయాణికులు వెళుతున్నారని ఈ ట్రైన్ ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు ప్రయాణికుల ఇబ్బందులను తొలగించేందుకు రైల్వే ఉన్నతాధికారులు ఇక్కడ ట్రైన్లను నిలుపుదల చేయాలన్నారు, అదేవిధంగా ఈ సమస్య పరిష్కారం కోసం స్థానిక శాసన సభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఎంపీ రమేష్ నాయుడుతో చర్చించి కేంద్ర మంత్రి దృష్టి కూడా తీసుకెళ్తామని ఆయన తెలిపారు, కమలాపురం ప్రాంతం వ్యాపారాలకు నిలువుగా ఉంటుందని దీనికి తోడు సమీపంలో మైదుకూరు నియోజకవర్గం కూడా ఉందని ఇటు కమలాపురం మైదుకూరు ప్రాంతాల నుంచి చెన్నై హైదరాబాద్ ప్రాంతాలకు ప్రతిరోజు ప్రయాణికులు ఉంటారని ఈ రైలు నిలబడకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి రైల్లో ప్రయాణించిన పరిస్థితి ఏర్పడిందన్నారు, అదేవిధంగా కమలాపూర రైల్వే స్టేషన్లో ఉన్న తొమ్మిది రకాల మౌలిక వసతులపై చర్చడం జరిగిందన్నారు ముఖ్యంగా కమలాపురం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అండర్ బ్రిడ్జి లో వర్షాకాలంలో నీరు నిలబడి రాకపోకలు ఇబ్బందికరంగా ఉంటుందని ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని తీర్మానించారు, అనంతరం పలు రకాల నిలపాలని స్టేషన్ మాస్టర్ నాగ ముద్దయ్య కు వినతిపత్రం జరిగింది ఈ కార్యక్రమంలో కమర్షియల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ యాదవ్ పాల్గొన్నారు..

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

**కార్యకర్తలపై దాడులు హేయమైన చర్య**

**దాడుల్లో గాయపడ్డ కార్యకర్తలను పరామర్శించిన ఎంపి**



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ పేరుతో కక్ష సాధింపు చేపట్టిందని, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టాలని కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైకాపా పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సింహాద్రిపురం మండలంలో తెలుగుదేశం పార్టీ దాడుల్లో గాయపడ్డ అబ్బాస్, ప్రతాపరెడ్డి, హాజీవల్లి లను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శుక్రవారంపరామర్శించి అధైర్య పడవద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు వారాల్లోనే వైకాపా కార్యకర్తలపై దాడి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దాడి చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాయపడిన కార్యకర్తలను మండల వైకాపా నాయకులతో కలిసి పరామర్శించి ఏ సమస్య జరిగిన తాము అండగా ఉంటామని భరోసా కల్పించామన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అని ముఖ్యమంత్రి కుమారుడు నారా లోకేష్ కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారన్నారు. రెండు రోజుల క్రితం వినుకొండలో వైకాపా కార్యకర్త రసీదు పై నడిరోడ్డులో వేల మంది చూస్తుండగా నరికి చంపడం దారుణం అన్నారు. అలాగే రాష్ట్రంలో పాటు కడప జిల్లాలో కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దాడులు చేస్తున్నారని గత కొద్ది రోజులకి వేంపల్లిలో అజయ్ కుమార్ రెడ్డి అనే కార్యకర్తపై తెలుగుదేశం కార్యకర్తలు హాకీ బ్యాట్లతో, బండరాళ్లతోదాడులు చేయడం శోచనీయమన్నారు. వైకాపా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాము ఇలా దాడులు చేసి ఉండి ఉంటే ఈరోజు తెలుగుదేశం పార్టీ కూడా ఉండేది కాదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలు చూడం,మతం చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రంలోని ప్రజలకు మంచి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం నాయకులు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూని నివారిద్దాం




సుండుపల్లి, మేజర్‌న్యూస్ : డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీ.సుండుపల్లిలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం పై డెంగ్యూ లక్షణాలు గురించి, చికిత్స నివారణ గురించి కేజీబివి జూనియర్ కాలేజీలో అవగాహనా కల్పించారు . సబ్ యూనిట్ అధికారులు వై. ప్రసాద్ యాదవ్, యన్ జయరామయ్య. డి. రమణ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం ఏడీస్ దోమ ద్వారా డెంగ్యూ వైరస్ ద్వారా వ్యాపిస్తుందన్నారు. డెంగ్యూ లక్షణాలు తీవ్ర జ్వరం, తలనొప్పి,కీల్లు, కండరాల నొప్పులు, వికారం, చర్మం పై దద్దర్లు,అలసట ఉన్నట్లు అయితే వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ను సంప్రదించాలన్నారు. డెంగ్యూ వ్యాధికి నిర్దిష్ట మైన చికిత్స ఏమి లేదని పై లక్షణాలు ఉన్నట్లు అయితే హాస్పిటల్ వైద్యుని సలహా మేరకే చికి త్స చేయించు కోవాలి. రక్త కణాలు తగ్గి డెంగ్యూ షాక్ సిడ్రోమ్ వచ్చి సీరియస్ అయేప్రమాదం ఉంటుందన్నారు.డెంగ్యూ నివారణ చర్యలు, దోమలు కుట్టకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి డెంగ్యూ వైరస్ సోకిన దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఇంటి లోపల దోమతరాలు వాడుకోవాలి, ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలి, నిలువ నీటిలో దోమలు పెరగకుండా నివారణచర్యలు చెప్పటాలి, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొబ్బరి బొండాలు, పగిలిపోయినా వస్తువులు, పాత టైర్లు, దోమలు పెరగకుండా జాగ్రత్తలు కలిపించారు.సుండుపల్లి, బిజీ రాచపల్లి, జీకే రాచపల్లి ల్లో కేజీ బీవీ స్కూల్, ట్రైబల్ హాస్టల్ , బి.సి. హాస్టల్స్ నందు మాలతియాన్ స్ప్రేయింగ్ చేసారు. ఈకార్యక్రమలో సూపర్వైజర్ ఏ.రమణ, రాజేశ్వరి, రామయ్య,ఏయన్ యమ్ నీలిమ,, ఆశాలు కళావతి, ముంతాజ్, పాలొగొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి వాహనాలపై దాడి అమానుషం

## ఎమ్మెల్సీ గోవింద రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : వైయస్సార్ సీపీ ఎంపీ మిథున్ రెడ్డి వాహనాలపై దాడి హేయమైన చర్య అని ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి పేర్కొ న్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలచే ఎన్నుకోబడిన పార్లమెంట్ సభ్యుడు ఎంపి మిథున్ రెడ్డి పుంగనూరు పర్యటనలో భాగంగా దళితుడైన మాజీ ఎంపీ రెడ్డప్ప స్వగృహానికి వెళితే టిడిపికి చెందిన వందలాదిమంది వచ్చి రాళ్లతో దాడి చేసి వాహనాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్యగా ఆయన అభివ ర్ణించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటీ నుంచి వరసగా జరు గుతున్న హత్యలు, దాడులు, ఆస్తుల ధ్వంసం కూల్చివేతల సంఘటనలు ప్రజా స్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థి తులు జరగలేదన్నారు. ఈ పరిస్థితులను పోలీసులు వెంటనే చక్కదిద్దే బాధ్య తను తీసుకుని అందరికీ రక్షణ కల్పించాలని ఆయన కోరారు .వినుకొండలో అందరూ చూస్తుండగానే వైయస్సార్ సీపీ నాయకుడు రషిద్‌ను అతి కిరాతకంగా హత్య చేయడం తదితర సంఘటనలను చూస్తే ఈ రాష్ట్ర పరిస్థితి ఎక్క డికి పోతుందనని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. నెల రోజులుగా వరసగా పసిపిల్లలపై అత్యాచారాలు జరగడం చాలా బాధాకరమన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మచ్చుమర్రిలో 9 ఏళ్ల బాలిక అత్యాచారానికి గురై, హత్యకు గురి అయిన బాలిక మృతదేహం ఆచూకీని ఇంతవరకు కనుగొనక పోవడం దారుణమన్నారు. తక్షణమే ఇటువంటి సంఘటనలను జరగకుండా, శాంతి భద్రతలను కాపాడి ప్రజల కోసం పనిచేసే విధంగా ప్రభుత్వం నిరూపించుకోవాలని ఎమ్మెల్సీ విన్నపించారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా చూడండి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల అసెంబ్లీ అర్బన్‌లో ఉండే భాకరాపురం జయమ్మ కాలనీలో నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉందని తెలుసుకొని ఆ గ్రామంలో మూడు రోజుల నుండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజల విచారించడం జరిగింది. బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ప్రజలతో మాట్లాడడం జరిగింది. మీ సమస్యలు పులివెందుల మున్సిపల్ కమిషనర్ కి తెలియజేసి తద్వార్గా నీళ్లు భాకరాపురానికి జయమ్మ కాలనీకి నీళ్లు ట్యాపలకు విడచాలని కోరడమైనది .కమిషనర్ ని టెక్నికల్ ఇస్ ఏదైనా జరిగినప్పుడు మీరు దయచేసి వాటర్ ట్యాంకులతో ప్రజలకు ఇబ్బంది పడకుండా నీళ్లు సప్లై చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పులివెందుల ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మురళి, ఇంటేపల్లి విష్ణు వీర చంద్ర, రామాంజనేయులు పాల్గొనడం జరిగినది.

# హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ




చెన్నూరు మేజర్ న్యూస్ : ప్రతి ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ వాడకాన్ని అలవాటుగా చేసుకోవాలని సీఐ నారాయణ యాదవ్ సూచించారు. అదనపు సినియర్ సివిల్ జడ్జి, లోకదాలత్ ఇన్చార్జి సెక్రటరీ ప్రత్యూష ఆదేశాల మేరకు లీగల్ సర్వీస్ కమిటీ,సీఐ నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి చెన్నూరు పాత రోడ్డు మీదుగా పుర వీధులగుండ కొత్త రోడ్డు వరకు విద్యార్థులతో కలసి ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాల హెల్మెట్ గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని హెల్మెట్ ధరించకపోవడంతో అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు జరిగినప్పుడు మృత్యువాత పడుతున్నారన్నారు. ప్యారా లీగల్ వాలంటీర్లు వినూత్న రీతిలో ద్విచక్ర వాహనదారులకు రోజా పూలు అందజేసి మీరు ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ ధరిస్తే తప్పనిసరిగా పూలబాట వుతుందని సూచించారు. కార్యక్రమంలో ఎల్ఈడిసిఎస్ శాంత, మనోహర్, పారా లీగల్ వాలంటీర్ దశరథ రామిరెడ్డి, ఏఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ సుబ్బయ్య, శ్రీరాములు,శ్రీకాంత్, మహిళా పోలీసులు లక్ష్మి, ప్రతిభ, చంద్రకళ లీలారాణి, ఉమా మహేశ్వరి, నాగజ్యోతి, సువర్ణ, రాజేశ్వరి, కళావతి, కౌసర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

**మండలంలో నీటి సమస్య తలెత్తకూడదు**
**ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులందరికీ పనులు కల్పించాలి**
**మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు**
**రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



చిన్నమండెం, మేజర్‌న్యూస్ : అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో అభివృద్ధికి నోచుకోని చిన్నమండెం మండలంలో అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అధికారులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. మండలంలో నీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పైప్లైన్ లీకేజీ ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టిసి బస్సులు సకాలంలో నడపాలని బస్టాండ్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచి బస్టాండ్ నందు ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. అధికారులు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెగా డీఎస్సీ ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా అరుపులైన పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అదేవిధంగా డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేసి డ్వాక్రా సంఘాలను బలేపేతం చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ అధికారులు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేయాలని ప్రస్తుతం వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజులలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అధికారులు ప్రభుత్వ పథకాలు అమలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, ఎంపీపీ సుధా మాధురి, ఎంపీడీవో రామకృష్ణ, తాసిల్దార్ ఆనంద్ కుమార్ మండల విద్యాశాఖ అధికారి శివా నాయక్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం

**ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య**



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు సమీపాన కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలో మొట్ట మొదటగా కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి సంవత్సరం లాగే ఈ నెల 21వ తారీకు ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ఈ గురు పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు కోలాట కార్యక్రమాలు గ్రామోత్సవం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పట్టణ పరిధిలోని పుర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిరిడి సాయినాధుని ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.



# నాణ్యతలేని సిసి రోడ్డుతో ఇబ్బందులు



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ జమ్మలమడుగు పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న సిమెంటు రోడ్డు నాణ్యత లేకపోవడంతో ముక్కలుగా చీలిపోయింది. అధికారులతో కుమ్మక్కై సరైన పర్యవేక్షణ లేకపోవ డంతో గుత్తేదారులు ఇష్టానుసారంగా అ రోడ్డు నిర్మాణం పనులు చేశారు. రోడ్డు వేసిన కొన్ని రోజులకే ముక్కలుగా చెల్లిపోయింది. రోడ్డు వేసే సమ యంలో ఇంజనీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారులు నాణ్యత లేకుండా రోడ్డును వేశారు. మున్సిపల్ కార్యాలయము ఎదురుగానే ఇలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించడం లేదు. ఈ రోడ్డు నుండి శేషారెడ్డి పల్లె, రోటరీనగర్, రైల్వే స్టేషన్‌కు ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డు నుండి ద్విచక్ర వాహనదారులు స్కూటర్ను నడపాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సమయాలలో ద్విచక్ర వాహనం జారిపడి ప్రమాదాలకు గురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. రాత్రి సమయాల్లో ఆ ప్రాంతంలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. విషసర్పాలు సైతం ముక్కలైన సిమెంటు రోడ్డులో ఉంటున్నాయని పలువురు చెబుతున్నారు. ఉదయం, సాయంకాలం పాదచారులు వాకింగ్‌కుఈ రోడ్డు నుండి వెళ్తుం టారు. పాదచారుల సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవలే ఒక వ్యక్తి ప్రమాదానికి గురై కాలు విరిగి ఫ్రాక్చర్ కావడం జరిగింది. మరో ఘటనలో యువకునికి గాయాలయి లివర్ దెబ్బతినిందని వైద్యులు తెలిపారు. కనీసం ఇప్పటికైనా జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి మరియు ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డును మరమ్మత్తులు నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే నాణ్యతతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మించి వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



పుల్లంపేట మేజర్ న్యూస్: మండలంలోని రామక్కపల్లె గ్రామానికి చెందిన ఓరుబల్లి జై సింహా(22) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకెళ్తే ఓరుబల్లి పెంచలయ్య, యశోద దంపతులకు ఇద్దరు కుమారులు. వీరు జీవనోపాధి నిమిత్తం ఇటీవలే గల్ఫ్ దేశమైన కువైట్‌కి వెళ్లారు అక్కడ కష్టపడి పని చేసు కుంటూ బిడ్డలను పోషించుకుంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పెద్ద కుమారుడైన జై సింహ కు గల్ఫ్ దేశానికి పిలిపించు కోవడానికి వీసా కూడా పంపించారు. మృతుడు జయసింహ గల్ఫ్ దేశానికి వెళ్లడానికి మెడికల్ టెస్ట్ సైతం వెళ్లి వచ్చాడు. అయితే ఇంతలో ఏమైందో శుక్రవారం సాయంత్రం తన ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా కన్న బిడ్డను కడసారిగా చూసుకోవడానికి వస్తున్నారు.

# స్నేహిత అమృత హస్తం నూతన భవన నిర్మాణానికి విరాళాలు అందించండి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల నియోజక వర్గం స్థాయిలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి 15 సంవత్స రాలుగా విద్య, వైద్య, పర్యా వరణ రంగాలతో పాటు అన్ని సామాజిక కార్యక్రమాలలో ఎనలేని సేవలందిస్తున్న విషయం పులివెందుల ప్రాంత వాసులకు తెలిసిందే. కరోనా లాంటి విపత్తు లలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన స్నేహిత అమృత హస్తం సేవా సమితి సేవలకు మెచ్చిన పెరుమాళ్ళ రాజేష్ గుప్తా అనే వ్యాపార వేత్త సొంత భవనం లేక ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కూడా ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే విద్యార్థులకు ఉచిత కోచింగ్, నిరుద్యోగ యువత కు, మహిళలకు స్వయం ఉపాధి కొరకు శిక్షణా కార్యక్రమాలతో పాటు నేత్ర సేకరణ కేంద్రం బాడుగ లేదా ప్రభుత్వ భవనాలలో సేవలందిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు గమనించిన ఆయన సొంత భవన నిర్మాణం చేసుకునేందుకు స్థలం వితరణ చేశారు.

# ప్రతి ఇంటికి నీరు చేరేలా చూడాలి

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. త్వరలో కాలువలు మంజూరు అయ్యేలా చూస్తానని జిల్లా కలెక్టర్ గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ప్రసన్న కుమార్, ఈఓ పిఆర్ డి, ఎంపిడిఓ, విఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.
అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# బిజెపి పాలనలో రైల్వే వ్యవస్థ అస్తవ్యస్థం

## కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి డా.అన్వర్



పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు పది సంవత్సరాల కాలంలో అనేక రైలు ప్రమాదాలు జరగడం బిజెపి పాలనలో రైల్వే వ్యవస్థ నిర్వహణ లోపానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఈ పది సంవత్సరాల కాలంలో నిన్న జరిగిన చండీగఢ్ బిబి దిబ్రూఘడ్ రైలు సంఘటన, అదే విధంగా గత సంవత్సరం జరిగిన ఒడిస్సాలోని రైలు ప్రమాదం, ఇలా అనేక రైలు ప్రమాదాలను చూసిన ప్రజలు రైలు ప్రయాణాలు చేయాలంటే బెంబేలెత్తే విధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భారతదేశ రైల్వే వ్యవస్థలో గంటకు 180 కిలోమీటర్ల వేగంతో నడిచే వందే భారత్ అనే రైలును పదేపదే ప్రారంభించి, దేశంలోనే అత్యంత వేగంగా నడిచే రైలు అని ప్రపంచానికి చూపించిన మోడీ ప్రభుత్వం, గతంలో 1988లోనే, కాంగ్రెస్ ప్రభుత్వం గంటకు 160 కిలోమీటర్ల వేగంతో నడిచే శతాబ్ది ఎక్స్ ప్రెస్ రైలును ప్రారంభించిందని ఆయన గుర్తు చేశారు. తరచుగా రైలు ప్రమాదాలు జరుగుతున్న వాటిని నివారించాల్సిన బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే వ్యవస్థలో ప్రత్యేకంగా ఉన్న బడ్జెట్ ను ,సాధారణ బడ్జెట్ తో కలిపి చేర్చడం అలాగే వందే భారత్ రైలును పదిసార్లు ప్రారంభించడం తప్ప, రైల్వే వ్యవస్థలో బిజెపి ప్రభుత్వం ఎలాంటి మార్పు చేయలేదని, ఇంకా రైల్వే స్టేషన్ లను అమ్మకానికి పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఇకనైనా ప్రమాదాలను నివారించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, సిబ్బంది కొరతను గమనించి ఆ దిశగా కార్యచరణ చేపట్టి ప్రమాదాలను నివారించాలని, అదేవిధంగా నిన్న జరిగిన దిబ్రూఘడ్ రైలు ప్రమాద క్షతగాత్రులకు 5 లక్షలు, మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు పరిహారం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజాగ్రహానికి గురౌతున్న బిజెపి

## మాజీ జిల్లా అధ్యక్షులు జి.చంద్రశేఖర్




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: 2024 జులై 19వ తేదీ ఉదయం 10 గంటలకు బద్వేల్ స్థానిక మార్కెట్ యార్డ్ వెనుక ఉన్న సుందరయ్య భవనం నందు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా "జిల్లా వర్క్ షాప్" డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని అధ్యక్షతన జరిగింది. మాజీ కడప జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు జి.చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ నేడు దేశంలో 2024 ఎన్నికల్లో మూడవ దఫా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మతతత్వ రాజకీయాలకు పట్టు సడలిందని విమర్శించారు మిత్రపక్షాలైన బాబు, నితీష్ ల పైన ఆధారపడి అధికారంలోకి వచ్చిందని టిడిపి బిజెపి సొంత బలం 2019 పార్లమెంట్లో సంఖ్యా బలం 303 ఉంటే, 2024 నాటికి 240కి పడిపోయిందని పేర్కొన్నారు బిజెపి సిట్టింగ్ సీట్లు 63 ఓడిందని, ప్రజలు దేశంలో బలమైన ప్రతిపక్షాలకు అవకాశం కల్పించారన్నారు. బిజెపి మోడీ పొలిటికల్ గ్రాఫ్ క్రమంగా తగ్గి బలహీనపడుతోందని అనడానికి అయోధ్యలో బిజెపి ఓడిపోవడం, వారణాసిలో బిజెపి మెజార్టీ తగ్గడం రుజువైందన్నారు 2024 ఎన్నికలు ప్రజల తీర్పు పాలకులకు కనువిప్పు కావాలన్నారు రాష్ట్రంలో సచివా లయ వాలంటీర్స్ ను బలవంతంగా రాజనామాలు చేపించారని వారిని తిరిగి విధులోకి తీసుకోవాలన్నారు. డిఎస్సి నోటిఫికేషన్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల ప్రభుత్వ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసే విధంగా ఉండాలన్నారు. టెట్ కు చదువుకోవడానికి సమయం ఉండాలన్నారు. ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలకు ప్రిపరేషన్ కూ సమయం ఉండాలన్నారు. రూరల్ ఎంప్లా యిమెంట్ ప్రోగ్రాం ప్రభుత్వాలకు లేవన్నారు. అవకాశవాద తప్పుడు పెడధోరణిల వైపు వెళ్ళకుండా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కృషి చేయాలన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్ , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చిన్ని, వి.శివకు మార్, జిల్లా ఉపాధ్యక్షులు నరసిం హులు, డేవిడ్, జిల్లా సహాయ కార్యదర్శిలు తులసి, అంజి, జిల్లా కమిటీ సభ్యులు విజయ, విశ్వనాథ్, మహేష్, మహిళా కన్వీనర్ గురుదేవి, లక్ష్మీదేవి జిల్లాలోని వివిధ ప్రాంతాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పరిశీలించిన కమిషనర్



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగ సందర్భంగా బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో తయారు చేస్తున్న వినాయకుని మట్టి విగ్రహాలను బి. కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్ పరిశీలించారు. శుక్రవారం బి. కొత్తకోట పట్టణ పరిధిలో వినాయకుని మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న ప్రాంతాన్ని కమిషనర్ మనోహర్ పరిశీలించి, విగ్రహాల తయారీదారులతో మాట్లాడారు. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, సింథటిక్ పెయింట్లను వాడరాదని హెచ్చరించారు. పండుగ ఉత్సవాలకు మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలన్నారు. నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాట్లు చేసే మండపాలకు నగర పంచాయతీ నుంచి అనుమతి పొందాలని చెప్పారు. ఆయన వెంట నగర పంచాయతీ సిబ్బంది, ఉన్నారు.

# రైతులకు , కౌలు రైతులకు , వ్యవసాయ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి

## ఏపీ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



కలసపాడు మేజర్ న్యూస్ : మండలంలోని వర్షా బావ పరిస్థితుల కారణంగా నష్టపోయిన రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సగిలి గురయ్య, గుడిమే సుదర్శన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలసపాడు మండలంలోని రెవిన్యూ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్‌కి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సగిలి గురయ్య జిల్లా నాయకులు సుదర్శన్ లు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా, రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలలో అన్ని పట్టణాలలో వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా కలసపాడు మండలం గ్రామం ప్రజలు నష్టపోయిన రైతులకు వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మార్వో కార్యాలయం అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2023వ సంవత్సరం కరువు, తుఫానులతో దెబ్బతిన్న పంటలకు పంటల బీమా పరిహారం రైతుల ఖాతాలలో వేయాలని కోరుతూ 2023వ సంవత్సరం ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రాయలసీమ మరికొన్ని జిల్లాలలో రైతులు నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2021వ సంవత్సరానికి సంబంధించిన పంటల బీమా పరిహారం 2022వ సంవత్సరం జూన్ నెలలో రైతుల ఖాతాలలో వేశారు. 2022వ సంవత్సరానికి సంబంధించిన పంటల బీమా పరిహారం 2023వ సంవత్సరం జూలై 8వ తేదీన రైతుల ఖాతాలలో వేశారు. గత (2023వ) సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు దెబ్బతినడంతో ప్రభుత్వం అనంతపురం, కడప, సత్య సాయి, కర్నూలు, నంద్యాల, నెల్లూరు, ప్రకాశం, వంటి జిల్లాలలో 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. 2023 వ సంవత్సరం డిసెంబర్ నెలలో వచ్చిన మీచాంగ్ తుఫాన్ తో కృష్ణ, గోదావరి డెల్టా ప్రాంతంలో చేతికొచ్చిన వరి పంట దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. కరువు, వరదలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయే రైతులను ఆదుకునేందుకు ఉచిత పంటల బీమా అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. రాష్ట్రంలో పాలించే పార్టీ మారింది. పార్టీతో పాటు దాని విధానం కూడా మారుతున్నట్లు కనిపిస్తున్నది. ఉచిత పంటల బీమా స్థానంలో రైతులకు భాగస్వామ్యం పేరుతో బీమా ప్రీమియం భారాన్ని రైతులపై వేసే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ ప్రవీణ్, హుస్సేన్ పీరా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ధాత్రి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అమూల్యమైనవి

## బిఒబి బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ కితాబు




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం ముఖ్య కేంద్రంగా ధాత్రి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకనమని కదిరి రోడ్డులోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ కితాబునిచ్చారు. బ్యాంక్ ఆఫ్ బరోడా117వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్యాంకు సీఎస్ఆర్ యాక్టివిటీసులో భాగంగా శుక్రవారం ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి అక్షరధాత్రి స్టడీ సెంటర్లలోని పేదపిల్లల విద్యాభ్యాసం కోసం విద్యాసామాగ్రిని ఆనంద నిలయంలోని వృద్ధులకు దుప్పట్లని ధాత్రి ఫౌండేషన్ కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ శంఖారపు స్వాతి చక్రపాణికి అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అక్షరధాత్రి స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి ఉచితంగా విద్యను అందించడం,అదేవిధంగా నిరాదరణకు గురైన వృద్ధుల ఆలనా పాలన చూస్తున్న ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి మరియు చక్రపాణిల సేవలు అమోఘమని కొనియాడారు. మున్ముందు ధాత్రి ఫౌండేషన్ సేవలు మరింత విస్తరింప చేయాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఫౌండేషన్ అభివృద్ధికి తమవంతు సహాయ,సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా చిన్నారులు,వృద్ధులకు సహకారం అందించిన బ్యాంకు ఆఫ్ బరోడా మేనేజర్ మరియు సిబ్బందికి ధాత్రి ఫౌండేషన్ తరపున డాక్టర్ స్వాతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు మోహన్, అంజయ్య,అసోసియేట్స్ రాజేష్,నవీన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సమావేశానికి తరలిరండి



పుల్లంపేట, మేజర్ న్యూస్ : ఆదివారం పుల్లంపేట ఎస్‌బివిడి సభా ప్రాంగణంలో జరిగే రైల్వే కోడూరు నియోజకవర్గం పద్మశాలి సంఘం సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరవాలని పద్మశాలి సంఘం నాయకులు దొంతు శివయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో పద్మశాలి కులం తరుపున చలో విజయవాడ కార్యక్రమునకు సంబంధించి పలు విషయాలపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తున్నామని,ఇందుకు నియోజకవర్గంలోని పద్మశాలి కుటుంబ సభ్యులందరూ హాజరై పలు సూచనలు సలహాలు అందించాలని ఆయన కోరారు.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవ, ముక్కా వరలక్ష్మమ్మ




ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ఓబు లవారి పల్లి మండలం వైకోట పంచాయతీ అద్దేపల్లి గ్రామంలో అద్దిపల్లె శ్రావణ్ కుమార్ రాజు మౌనిక కుమారుడైన యత్విక్ వర్మ మొదటి పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రైల్వే కోడూరు టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొని చిన్నారి నోరు తీపి చేసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సంగరాజు సుబ్బరాఘవ రాజు పెద్దపల్లి సుబ్రహ్మణ్యం రాజు దామోదర్ రాజు ఈశ్వర్ రాజు దశరథ రాజు రామరాజు బత్తిన వేణుగోపాల్ రెడ్డి సింగమాల మహేందర్ రెడ్డి పొలసని కిరణ్ కుమార్ సాలవ రమణ రాజు బాలాజీ ప్రేమ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

